మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :102 | బుధవారం 12 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# అనర్హత వేటు పడుతుందనే అసెంబ్లీకి వస్తున్నారు..

### కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



మాజీ సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఇన్నాళ్లూ ఫామ్ హౌజ్ లో రెస్ట్ తీసుకున్న కేసీఆర్.. అనర్హత వేటు పడుతుందనే నేడు అసెంబ్లీకి వస్తున్నారని మండిపడ్డారు. తూప్రాన్ లో స్కూల్ బస్సు ప్రమాదం జరిగి విద్యార్థులు చనిపోతే సీఎం హోదాలు కనీసం పిల్లలని చూడటానికి కూడా కేసీఆర్ రాలేదని, అలాంటి కేసీఆర్ కు విమర్శించే హక్కు లేదని మండిపడ్డారు.

# వారి బాధలు పట్టవా..

## సీఎం రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్



పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు.

### మాది ఫామ్‌హౌస్‌లో పడుకునే ప్రభుత్వం కాదు..

# ప్రజా ప్రభుత్వం

### మంత్రి పొంగులేటి



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా మాది ఫామ్‌హౌస్‌లో పడుకునే ప్రభుత్వం కాదని.. ప్రజా ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి..

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు..



చాన్నాళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో.. కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం జరిగింది. ఇందులో.. రాష్ట్ర అసెంబ్లీ, మండలిలో పార్టీ గొంతును వినిపించాలని ప్రజాప్రతినిధులకు కేసీఆర్ సూచించారు. పార్టీపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయం వెళుతుందన్న బీఆర్ఎస్ అధినేత.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్న అంశాలపై పార్టీ తరఫున గట్టిగా మాట్లాడాలని సూచించారు. అనేక విషయాల్లో సభలో వ్యవహరించాల్సిన తీరుపై సూచనలు, సలహాలు అందించారు.

బీఆర్ఎస్ పార్టీ శాసన సభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికి సభలకు హాజరు కావాలని సూచించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలంటూ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుల్ని సభలో లేవనెత్తాలని, ఏవైనా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు వెంటనే ప్రశ్నించాలన్నారు. కొన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీ మీద, గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాల మీద అనేక నిందలు, విమర్శలు వస్తున్నాయని.. వాటికి సరైన సమాధానం ఇవ్వాలన్నారు. అలా చేయకపోతే.. ప్రజల్లోకి పార్టీ మీద వ్యతిరేకత వచ్చే ముప్పుందని అన్నారు.

# చిల్లర వేషాలు మానుకోకపోతే

### చట్టపరమైన చర్యలు తీసుకుంటా

### ఆర్ఎస్పీ వార్నింగ్



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నా రాజకీయ భవిష్యత్‌పై గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆర్ఎస్పీ హెచ్చరించారు.

## నిరుద్యోగ యువతకు

# గుడ్ న్యూస్..



# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో అసెంబ్లీ దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు.నేడు ఉ. 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 19 లేదా 20న వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం భట్టి ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి 3 లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఎట్లుండె తెలంగాణ..

## ఎట్లాయె తెలంగాణ..! కేటీఆర్ ఆవేదన



కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటిమాట

"నువ్వు విజయాన్ని కలిగి ఉన్నప్పుడు అహంకారం వద్దు, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు నిరాశ వద్దు."



-ఎం. ఎస్. ధోని

# కేసీఆర్‌కు జీతం ఇవ్వొద్దు:

## స్పీకర్ కు కాంగ్రెస్ నేత లేఖ..



మాజీ సీఎం కేసీఆర్ కు జీతం నిలిపివేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు లేఖ రాశారు కాంగ్రెస్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్. మంగళవారం స్పీకర్ ను కలిసిన రాజశేఖర్ లేఖను సమర్పించారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి రావడం లేదని.. ఆయనకు జీతభత్యాలు నిలిపివేయాలని లేఖలో పేర్కొన్నారు రాజశేఖర్. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు.

# కుల రాజకీయాలకు కేరాఫ్ గా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు..

### కేంద్రమంత్రి సంచలన ట్వీట్



కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆ విషయంలో ఒకదానిని మించి మరొకటి పోటీ పడుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు జాత్యహంకారాన్ని ప్రోత్సహించడం , మతం పేరుతో విభజన చేయడం బుజ్జగింపు రాజకీయాలు చేయడం లో గుర్తింపు పొందాయని బీజేపీ చేసిన ట్వీట్ కు స్పందించిన కేంద్రమంత్రి.. కాంగ్రెస్ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కుల, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాయి అని విమర్శలు చేశారు.

## తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు..

**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయన్న మాజీ సీఎం కేసీఆర్.. రాష్ట్రంలో ఎండిన పంటలు, అందని కరెంటు, సాగునీరు కొరత, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై ప్రశ్నల్ని లేవనెత్తాలని సూచించారు. ముఖ్యంగా.. వేసవి వచ్చేసిన కారణంగా మారుమూల పల్లెలకు అందించాల్సిన మంచి నీటి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్న బీఆర్ఎస్ అధినేత.. ఎక్కడైనా సమస్యలు ఉంటే అసెంబ్లీలో పోరాడాలని సూచించారు.

రిజర్వేషన్ల అంశంలో పార్టీ విధానానికి అనుగుణంగానే నడుచుకోవాలని సూచించిన కేసీఆర్.. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని ఆదేశించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరు పై మాట్లాడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏ పెండింగ్, పీఆర్సీ అమలు పై అసెంబ్లీ, మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై ప్రశ్నించాలని, ఆరు గ్యారంటీ ల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్ని పరిశీలించాలని పార్టీ ప్రజాప్రతినిధులకు సూచించారు.

విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడం గురించి, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు సహా తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ.. తన పార్టీ నేతలకు సూచించారు. దళిత బంధును నిలిపివేయడం, గొర్రెల పెంపకం, చేపల పంపిణీ అమలు కోసం అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కేసీఆర్ సూచించారు. రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధల్ని, వారి కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకుని.. వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని పశ్నించాలని అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

కాగా%ొ% అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు సాగిన లెజిస్లేటీవ్ పార్టీ మీటింగ్ లో పలు అంశాలపై చర్చించారు. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశంలో నిర్ణయించిన పార్టీ నేతలు..

సభల్లో ఇంకా ప్రతిభావంతంగా ప్రజా సమస్యల మీద పోరాడేందుకు ఒకరికొకరు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. అందు కోసం డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## మాది ఫామ్‌హౌస్‌లో పడుకునే ప్రభుత్వం కాదు.. ప్రజా ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

**మొదటి పేజీ తరువాయి**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. అప్పులు తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. 56 నియోజకవర్గాలలో రెండు కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు. ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంపై ఉందని చెప్పారు. ఇసుక తరలింపుపై అభ్యంతరాలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు సూచించారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మాణం చేయలేదని.. ఎక్కడ చూసినా మొండి గోడలు, అసంపూర్తి నిర్మాణాలేనని విమర్శించారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గర్వంగా చెప్పారు.

## ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ..! కేటీఆర్ ఆవేదన

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనంలో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ! అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## జన్వాడ డ్రోన్ కేసు... సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్ పై హైకోర్ట్ కీలక నిర్ణయం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై గతంలో నమోదైన జన్వాడ డ్రోన్ కేసు కొట్టివేయాలంటూ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు, ఆ పార్టీ నేత కేటీఆర్ కు చెందిన జన్వాడలోని ఫాంహౌసుపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ 2020 మార్చిలో రేవంత్ రెడ్డిపై కేసు నమోదయింది. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఈకేసులో అప్పట్లో రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కాగా తనపై పెట్టిన తప్పుడు కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ ఫాంహౌసు ఉన్న ప్రాంతం నిషేధితం ఏమీ కాదని, తప్పుడు కేసులు పెట్టి రేవంత్ రెడ్డిని జైలుకు తరలించారని ఆయన తరపున న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. కాగా ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ.. కేసు విచారణను ఈనెల 19కి వాయిదా వేసింది

## అనర్హత వేటు పడుతుందనే అసెంబ్లీకి వస్తున్నారు.. కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

**మొదటి పేజీ తరువాయి**

మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మంత్రి చేసిన హాట్ కామెంట్స్:

కేసీఆర్ దొంగ దీక్షలు చేశారు
కొండగట్టు బస్సు యాక్సిడెంట్ జరిగి ప్రజలు చనిపోతే కేసీఆర్ వెళ్ళలేదు
కానీ ఇంట్లో కుక్క చనిపోతే మాత్రం డాక్టర్ నే సస్పెండ్ చేశారు
కేసీఆర్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నాము..
10 ఏండ్లు తెలంగాణలో అధికారంలో ఉంటాం
రైతులు బోనస్ ఇచ్చాము ఆనందంలో అన్నారు..
దేశంలో ఎవరు ఇప్పటివరకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదు
మోడీ రూ.15 లక్షలు ప్రజల అకౌంట్ లో వేస్తామని అన్నారు
2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన కేబినెట్ లో ఎలాంటి గొడవ జరగలేదు.
బీజేపీ మహేశ్వర్ రెడ్డి ఏ మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదు.
సీఎం గా రేవంత్ రెడ్డి పదేళ్లు ఉంటారు.. మార్పు అనేది ప్రచారమే.
200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము..
రాష్ట్రంలో అందరూ ఇప్పుడు సన్న వడ్లు వేశారు.
ఒక్క నిజామాబాద్ రైతులకు సన్న వడ్లకు 95 కోట్ల రూపాయల బోనస్ వచ్చింది.
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదు.
బీజేపీని గెలిపించేందుకు అభ్యర్థిని నిలబెట్టలేదు
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ నేతలు కలిసి ప్రచారం చేశారు.
భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ ఉండదు.. బ్రహ్మ దేవుడు వచ్చినా ఆ పార్టీని కాపాడలేరు.
బీసీ కులగణన పై మాట్లాడే హక్కు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కవితకు లేదు.
కులగణనలో పాల్గొనని వారికి మాట్లాడే హక్కు ఎక్కడిది..?..

## నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్..

నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారి ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెడుతున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సంక్షేమ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఈ స్కీం కింద రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు సాయం చేస్తామని తెలిపారు. రూ.6వేల కోట్లతో ఈ స్కీం రూపొందించామని.. 5 లక్షల మందికి తగ్గకుండా సాయం చేస్తామని ఆయన చెప్పారు. హైదరాబాద్ లో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.

మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఈ స్కీం కింద దరఖాస్తులు స్వీకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అర్హులకు శాంక్షన్ లెటర్స్ అందజేస్తామని చెప్పారు. ఈ పథకానికి చెందిన పూర్తి విధివిధానాలను రేపు మరోసారి మీడియా సమావేశం నిర్వహించి సవివరంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

అలాగే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు రూ.540 కోట్లతో వసతుల ఏర్పాటు చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలోని వారసత్వ కట్టడాలను కాపాడేందుకు మొదటి విడతగా రూ.115.5 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ అనంతరం చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి ప్రధాన ద్వారాన్ని వినియోగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## కేసీఆర్‌కు జీతం ఇవ్వొద్దు:

### స్పీకర్ కు కాంగ్రెస్ నేత లేఖ..

మాజీ సీఎం కేసీఆర్ కు జీతం నిలిపివేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు లేఖ రాశారు కాంగ్రెస్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్. మంగళవారం స్పీకర్ ను కలిసిన రాజశేఖర్ లేఖను సమర్పించారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి రావడం లేదని.. ఆయనకు జీతభత్యాలు నిలిపివేయాలని లేఖలో పేర్కొన్నారు రాజశేఖర్. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు.

ఇదిలా ఉండగా.. కేసీఆర్ బడ్జెట్ సెషన్స్ కి హాజరవుతారని స్పష్టం చేశారు కేటీఆర్. గత ఏడాది బడ్జెట్ సమావేశాలకు ఒక్కరోజు హాజరై వెళ్లిపోయిన కేసీఆర్.. ఈ ఏడాది కూడా ఒక్కరోజే బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్నారని తెలుస్తోంది. ఇటీవలే పాస్ పోర్టును మార్చుకున్న కేసీఆర్ దంపతులు త్వరలోనే విదేశాలకు వెళ్లే యోచనలో ఉన్నారనే ప్రచారం సాగుతోంది.

కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్ని అధికార కాంగ్రెస్ చాలా రోజులుగా తప్పు పడుతూ వస్తోంది. ముఖ్యమంత్రి సహా మంత్రులంతా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ అపారమైన అనుభవంతో తమకు మార్గనిర్దేశనం చేయాలంటూ సీఎం రేవంత్ పలుమార్లు అసెంబ్లీ వేదికగానే పేర్కొన్నారు. అయినా కేసీఆర్ అసెంబ్లీలో అడుగు పెట్టలేదు.

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో అసెంబ్లీ దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు.నేడు ఉ. 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 19 లేదా 20న వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం భట్టి ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి 3 లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

గవర్నర్ ప్రసంగం అనంతరం బీఏసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు, ఏ అంశాలపై చర్చించనున్నారో ఖరారు చేయనున్నారు. బడ్జెట్ సమావేశాలు ఈనెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉందని అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం ఉభయసభల్లో వేరు వేరుగా చర్చించి ఆయనకు ధన్యవాదాలు తెలుపు తీర్మానం చేస్తారు. ఈనెల 17, 18 తేదీల్లో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ తీర్మానం చేయనున్నారు.

ఈనెల 19న బడెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం. ఈ నెలాఖరు వరకు సభ జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా బడ్జెట్‌తో పాటుగా ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్‌లు 42 శాతం అమలుచేస్తూ తీర్మానమే ప్రధానంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకానున్నారు. తాను సమావేశాలకు వస్తానని ఆయనే స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సమావేశాలు ఆసక్తికరంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రైతులు, నిరుద్యోగుల సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటిలు ఇలా పలు ప్రధానమైన అంశాలు చర్చకు రానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అటంకాలు కలగకుండా సమావేశాలు జరిగే విధంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## వారి బాధలు పట్టవా.. సీఎం రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్

క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు

## చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటా

### ఆర్ఎస్పీ వార్నింగ్

**మొదటి పేజీ తరువాయి**

నేను రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో, ఏ వర్గాల భవిష్యత్ కోసం పనిచేయాల్నో నాకు క్లారిటీ ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీ లాగా పదవులకోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి నాకు లేదు. అన్ని పైసలు కూడా నా దగ్గర లేవు. తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తికి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ సరైన వేదిక అని బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సాహంతో తెలంగాణ 2.0ను ఎలా సృష్టించాలన్న పనిలో బిజీగా ఉన్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## కుల రాజకీయాలకు కేరాఫ్ గా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు.. కేంద్రమంత్రి సంచలన ట్వీట్

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆ విషయంలో ఒకదానిని మించి మరొకటి పోటీ పడుతున్నాయని కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు జాత్యహంకారాన్ని ప్రోత్సహించడం , మతం పేరుతో విభజన చేయడం బుజ్జగింపు రాజకీయాలు చేయడం లో గుర్తింపు పొందాయని బీజేపీ చేసిన ట్వీట్ కు స్పందించిన కేంద్రమంత్రి.. కాంగ్రెస్ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కుల, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాయి అని విమర్శలు చేశారు.

అలాగే కర్ణాటక లో ప్రవేశపెట్టిన మోడర్న్ ముస్లిం లీగ్ బడ్జెట్ అయినా, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రంజాన్ రాయితీలు , ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట సమాజానికి ప్రకటించిన ఉచితాలు అయినా, ఆయా వర్గాలకు అనుకూలంగా ప్రవర్తించడంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఒకదానిని మించి మరొకటి పోటీ పడుతున్నట్లు అర్థమవుతోంది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే హిందూ పండుగలకు మాత్రం ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తున్నాయి అని బీజేపీ నేత రాసుకొచ్చారు. కాగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై విమర్శలు చేస్తూ.. సంచలన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసింది.

## మండలిలో 'ఇసుక'పై మంటలు..

### అప్పుడు-ఇప్పుడు లెక్కలు ఇవిగో

శాసనమండలిలో ఇసుక వ్యవహారం అధికార టీడీపీ-విపక్ష వైసీపీ మధ్య మాటలు తారాస్థాయికి చేరాయి. వైసీపీ ప్రభుత్వం 10 టన్నుల లారీ కేవలం 12 వేలకు మాత్రమే దొరికేదన్నారు విపక్ష నేత బొత్స సత్యనారాయణ. ఇవాళ కూడా అదే రేటుకు ఇసుక లభిస్తుందన్నారు

ఇసుకపై రచ్చ

ఉచితంగా ఇస్తే ధర తగ్గాలని బొత్స పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆ లెక్కన ఎలాగలేదన్నా నాలుగువేలు తగ్గాల్సి ఉందన్నారు. ఎనిమిది వేలకు దొరకాల్సిన ఇసుక 12 వేలకు దొరుకుతుందన్నారు. ఆ ఇసుక ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. శ్రీకాకుళం నుంచి ప్రాంతం నుంచి ఆ ఇసుక వస్తుందన్నారు.

లెక్కలు వివరించిన మంత్రులు

వెంటనే మంత్రి కొల్లు రవీంద్ర జోక్యం చేసుకున్నారు. గతంలో ఇసుక రీచ్‌ల వద్ద రేటు 370 రూపాయలు ఉండేదన్నారు. గతంలో ఇసు రీచ్ ల వద్ద రుసుం వసూలు చేసే వారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి రుసుం వసూలు చేయలేదన్నారు. లోడింగ్, అన్ లోడింగ్, ట్రాన్స్‌పోర్టు ఛార్జులు మాత్రమే వినియోగదారులు చెల్లించు కోవాలన్నారు.

విశాఖలో ఒకప్పుడు రూ. 1700 అమ్మారని, ఇప్పుడు రూ. 600 లభిస్తుందన్నారు. ఇసుకను తీసుకొచ్చి స్టాక్ పాయింట్‌లో స్టోరేజ్ చేయడం వల్ల లోడింగ్ ఛార్జీలు రెట్టింపు అవుతాయన్నారు. విజయవాడలో ప్రస్తుతం రూ. 300 కే వస్తుందన్నారు. దీనిపై విచారణ చేయవచ్చన్నారు. దీనిపై సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటామన్నారు.

ఇదీ అసలు

మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం విపక్షం సంతృప్తి చెందలేదు. ఈలోగా మంత్రి అచ్చెన్నాయుడు దీనిపై వివరాలు బయటపెట్టారు. 2024లో ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. శ్రీకాకుళంలో ట్రాక్టర్ ఇసుక గతంలో రూ.8500 వుండేదన్నారు. ఇప్పుడు రూ. 1800 లకు ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారని వివరించారు. పోటీతత్వం పెరగడం వల్ల తక్కువకే ఇసుక లభిస్తుందన్నారు.

ఇసుక వినియోగం విశాఖలో ఎక్కువగా ఉందన్నారు. ఒకప్పుడు లారీ ఇసుక రూ.50 వేలు లేదా రూ. 60 వేలు ఉండేదన్నారు. ఇప్పుడు అదే ఇసుక రూ. 28 వేలకు దొరుకుతుందన్నారు. ఉచిత ఇసుక పెట్టామని, లోడింగ్, అన్ లోడింగ్, రవాణా ఖర్చులు తప్పితే దీనిపై ప్రభుత్వానికి ఒక్క పైసా ఆదాయం రాలేదన్నారు.

తొలుత సీనరేజ్ ఛార్జీలు పెట్టామని దీనివల్ల చాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. ఇసుక దందాపై పేపర్‌లో వస్తే వెంటనే కలెక్టర్లకు సమాచారం ఇస్తున్నామని తెలిపారు. తక్కువ ధరకు వినియోగదారులకు అందాలన్నదే తమ ఉద్దేశమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టన్ను రూ. 12 వేలు ఉండేదన్నారు. ఇప్పుడు సగానికి పైగానే తగ్గిందన్నారు.

మంత్రి పార్థసారధి నోరు విప్పారు. గడిచిన ఐదేళ్లలో విశాఖలో లారీ ఇసుక రూ. 12 వేలకు దొరికిందేమో సభ్యులు వెరిఫై చేసుకోవాలన్నారు. ఈ విషయంలో దీనికైనా సిద్ధమేనని సమాధానం ఇచ్చారు. వెంటనే బొత్స జోక్యం చేసుకున్నారు. పదండి వెళ్దామన్నారు. వెంటనే మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు లెక్కగట్టకుండా సభకు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వాళ్లు నిరూపించుకోవడానికి ఏమీ ఉండదన్నారు. కేవలం బురద జల్లడమే వారి పని అని చెప్పుకొచ్చారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విశాఖలో తాము వచ్చినప్పుడు టన్ను రూ. 1700 నుంచి రూ. 2 వేలు మాత్రమే పలికిందన్నారు. వాహనాలకు జీపీఎస్ స్టిసమ్ ఏర్పాటు చేశామని ట్రాకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ఇసుక అనేది కీలకమన్నారు. అందుకే ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు.

## మోత్కూర్‌లో చాపల మార్కెట్ ప్రారంభం




మోత్కూర్ 11మార్చ్ ( క్రాంతి న్యూస్):మోత్కూర్ మున్సిపాలిటీలో చెరువుకట్ట ప్రాంతంలో కాళీ ప్రదేశంలో కొత్తగా నిర్మించిన చాపల మార్కెట్‌ను స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుల సామల్ మాట్లాడుతూ,ఈ చేపల మార్కెట్ ఏర్పాటుతో చేపల వ్యాపారస్తులకు మంచి వ్యాపారం జరిగి, లాభాలు పెరుగుతాయని అన్నారు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ సహకారంతో ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేశాం అని తెలిపారు. చేపల వ్యాపారం చేసే వారంతా వినియోగదారులకు నాణ్యమైన, తాజా చేపలను అందించాలని, అలా చేస్తే వినియోగదారుల నమ్మకం పెరిగి, వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని సూచించారు.కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మి నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పిఎసిఎస్ చైర్మన్ వేలపుడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ చక్రవర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## గోవిదాపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో యస్.సి రిజర్వేషన్ కల్పించాలి

### సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్.






మోత్కూర్, 11మార్చ్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం గోవిందపురం, గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు అందించడం జరిగింది. గోవిందపురం గ్రామంలో 30 సంవత్సరాలుగా దళితులకు సర్పంచ్ ప్రాతినిధ్యం లేకుండా చేస్తూ జనాభా తక్కువ ఉన్నారు అనే భావనతో ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయకుండా అడ్డుకట్ట వేస్తున్న అధికాలులను విచారణ చేసి చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గోవిందపురం గ్రామంలో రెండే సామాజిక తరగతులకు సంబంధించిన కులాలు ఉండడం జరిగింది.బీసీ.బి.తౌగట, ఎస్సీ.మాదిగ ఈ రెండు కులాలు మాత్రమే ఈ గ్రామంలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నటువంటి పరిస్థితి కనపడుతుంది. గ్రామపంచాయతీ ఏర్పడ్డప్పటి నుంచి ఒక్కసారి మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ వచ్చి ఎస్సి అభ్యర్థి సర్పంచిగా పరిపాలన కొనసాగించడం జరిగింది. అప్పటి నుంచి నేటి వరకు సుమారు 30 సంవత్సరాలుగా ఎస్సీలకు రిజర్వేషన్ రాకుండా జనాభా తక్కువ ఉన్నారనే అసంభవనంతోటి రిజర్వేషన్ వర్తింపజేయకుండా అప్పటి అధికారులు కుమ్మక్కై కేవలం ఒక్క బీసీ వర్గానికి మాత్రమే రిజర్వేషన్ ఖరారు చేస్తూ వాళ్లను మాత్రమే సర్పంచ్ గా అధికారం కట్టబెడుతున్న పరిస్థితి కనపడతా ఉంది జనాభా పెరుగుతుంది సొసైటీ మారుతుంది రిజర్వేషన్లు కూడా పెరుగుతున్నాయి కానీ దళితులకు రావాల్సినటువంటి రిజర్వేషన్లు మాత్రం పక్కదారి పడుతున్నాయి వీటికీ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం. తక్షణమే అధికారులు గోవిందపురం గ్రామం మీద దర్యాప్తు ప్రారంభించాలని అధికారులను కోరుతూ గోవిందపురం దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్,చంద్రయ్య,లింగయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన కారు



మోత్కూర్ 11మార్చ్ (క్రాంతిన్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో కారు అదుపుతప్పి దూసుకెళ్లిన చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, నల్గొండ నుండి జనగాం వెళ్తున్న AP15AV7950 నంబర్ గల కారు గుండాలకు వెళ్లే రహదారిలో ప్రమాదానికి గురైంది. జమాచెట్ల బావి క్రాస్ రోడ్డు వద్ద వేగాన్ని నియంత్రించలేకపోవడంతో కారు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణహాని జరగలేదు. స్థానికుల సమాచారం ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఒక్కరే ఉన్నారని తెలిపారు. బాధితుడు జనగాం జిల్లాకు చెందిన ఒగ్గుకథ కళాకారుడిగా గుర్తించినట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ



ఖమ్మం,11 మార్చి క్రాంతిన్యూస్ : కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మంగళవారం కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన, వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది. ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ గారు, తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు.

అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ, సూక్ష్మస్థాయిలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కి చెందినవాడు. అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంథాని విశ్వసించి అమలు జరిపాడు. ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లింది. 1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్ధాలకు అసత్యలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయట పెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్ ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. వీరిని షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శనాత్మక మద్దతూ కాదు. ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,


ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జూర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: మంత్రి శ్రీధర్ బాబు

### రూ . 41.19 కోట్ల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,11 మార్చి (టీజీ 24): మౌలిక వసతుల కల్పనకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ లో రూ. 4119. లక్షల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రామంతపూర్ వార్డు ఇందిరా నగర్ మెట్ల గల్లి లో రూ. 88.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్, సి సి రోడ్డు పనులకు, కోటి రూపాయల వ్యయంతో రామంతపూర్ రజక సేవా సంఘం, అంబేద్కర్ సేవా సంఘం మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులకు, బాలకృష్ణ నగర్, కె.టి.ఆర్ నగర్ లలో కోటి 20 లక్షల వ్యయంతో 450/300 డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, ఉప్పల్ భగాయత్ ఫేస్ 1 లో నీటి సరఫరా వ్యవస్థ, సీవరేజ్ సిస్టం పటిష్టత, మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 25.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 6.26 కోట్ల వ్యయంతో సూర్య నగర్, శ్రీరామ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, స్వరూప్ నగర్, సత్య నగర్, టి.వి కాలనీ లలో సిసి రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు, ఉప్పల్ సర్కిల్ భరత్ నగర్ రామాలయం కాలనీ వద్ద రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ రీమోడలింగ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్, సి సి రోడ్డు పనులకు, ఉప్పల్ సర్కిల్ డివిజన్ 14 లోని పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, 7హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో రూ. 4.88 కోట్ల వ్యయంతో ప్రస్తుత సీవరేజ్ లైన్లను రీమోడలింగ్ చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉప్పల్ - నారపల్లి ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు కొత్తగా ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ నలుమూలలా మెట్రో రైలు, తీసుకువస్తామని, కాలుష్యం లేని బస్సులను తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయడంతో పాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కలెక్ట్ గౌతం పొత్రు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు రజిత, బండారు శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు




## సర్పంచ్ రేసులో బానోత్ వీరేందర్.

**-బిఆర్ఎస్ పార్టీ నాయకుల అండదండలతో విజయం సాధిస్తాను.**

**-ప్రభుత్వంతో ఇబ్బంది పడిన రైతులే గెలిపిస్తారు.**



పర్వతగిరి, 11 మార్చి (క్రాంతిన్యూస్ ): పర్వతగిరి మండలంలోని ఏబి తండా గ్రామపంచాయతీకి త్వరలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకుల అండదండలతో విజయం సాధిస్తానని గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండాకు చెందిన బానోతు వీరేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బంది పడిన రైతులే నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని, ఆ నమ్మకం తనపై ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల తీర్మానం ప్రకారం పరిపాలన చేసి చూపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకుల, కార్యకర్తలు ఆదేశిస్తే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో ఉంటానని, పార్టీ ఆదేశం మేరకే నడుచుకుంటానని తెలిపారు. ఏది ఏమైనా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి కనీస అవసరాలు అయినా నీరు, పరిశుభ్రత, విద్యుత్తు, రోడ్లు, డ్రైనేజీ తదితర వాటికోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి చేరవేరే విధంగా కృషి చేస్తానని, ప్రజల కష్టసుఖాలలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలుపుతూ, ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి, 11మార్చి (క్రాంతిన్యూస్ ): మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండలంలో కొంకపాక మాజీ ఎంపీటీసీ కరిమిళ్ల మోహన్ రావు అల్లుడు దుగ్యాల నవీన్ కుమార్ అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శినారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి 11 మార్చి (క్రాంతిన్యూస్ ): రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భూక్యా సమ్మయ్య సతీమణి స్వల్ప అనారోగ్యానికి గురై తొర్రూర్ పట్టణంలోని నిర్మల హాస్పిటల్లో చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి,వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల ఏస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ముఖ్య నాయకులు: ఉల్లెంగుల నర్సయ్య, నక్కీరేడ్డి రాజి రేడ్డి పాల్గొన్నారు.

## ఏపీలో పెంఛన్ తీసుకునేవారికి గుడ్‌న్యూస్.. ఆ ఆప్షన్ వచ్చేసింది, చాలా సింపుల్.. ఇలా చేయండి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు పొందుతున్న వారికి తీపి కబురు చెప్పింది. ఈ పథకంలో లబ్ధిదారులు వారు కోరుకున్న చోటుకు పింఛను బదిలీ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. పింఛన్ లబ్ధిదారులు సచివాలయాల ద్వారా బదిలీ చేసుకోవచ్చని.. ఈ సేవలను పొందొచ్చని తెలిపారు అధికారులు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పింఛన్ లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉందంటున్నారు. పింఛన్ బదిలీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

'ఎన్టీఆర్ భరోసా పింఛన్ బదిలీ చేయించుకోవాలనుకునే లబ్ధిదారులు గ్రామ సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. పింఛన్ వెబ్‌సైట్‌లో దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆప్షన్ ఇచ్చింది. ఇందులో పింఛన్ ఐడీ ఏ ప్రాంతం బదిలీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంతం అడ్రస్ ఇవ్వాలి. లబ్ధిదారులు నివాసం ఉంటున్న జిల్లా, మండలం, గ్రామ సచివాలయం పేర్లు పొందుపరచాలి. ఈ నూతన విధానం పింఛన్‌దారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీన సొంత ఊరికిరావాల్సిన అవసరం లేదు.. వారున్న చోటనే పింఛన్ నగదు పొందొచ్చు' అని అధికారులు తెలిపారు.

ఏపీ ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఒకవేళ నెలలో మొదటి తేదీ సెలవు రోజు అయితే ముందు నెల చివరి రోజే (ఒక రోజు ముందుగానే) పింఛన్ పంపిణీ చేస్తోంది. అయితే పింఛన్ల బదిలీకి సంబంధించి.. దూర ప్రాంతాల్లో ఉన్న కొందరు లబ్ధిదారులు వ్యయ ప్రయాసల్ని భరించి సొంత ఊళ్లకు వస్తున్నారు. వీరందరి ఇబ్బందుల్ని గమనించిన ప్రభుత్వం.. ఆ ఇబ్బందుల్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పింఛన్ల బదిలీలకు అవకాశం కల్పించింది.

గత ప్రభుత్వ హయాంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే వెంటనే రద్దు చేసేవారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నెలలకు ఒకసారి పింఛన్ డబ్బులు మొత్తం ఒకేసారి పొందేందుకు వెసులుబాటును కల్పించారు. అలాగే పింఛన్ల బదిలీలు చేసుకొనేందుకు అవకాశాన్ని ఇవ్వడంతో దూర ప్రాంతాల్లో ఉన్న లబ్ధిదారులకు మేలు కలుగుతోంది. అంతేకాదు ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ ఆప్షన్‌ను కూడా తీసుకొచ్చింది.

పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే.. వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఎప్పుడో ఐదారు నెలలు పింఛన్ కోసం వేచి ఉండే అవసరం లేకుండా చేసింది.. స్పౌజ్ కేటగిరీ కింద పింఛన్ మంజూరు చేస్తోంది. ఉదాహరణకు జనవరిలో పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఫిబ్రవరి నుంచి భార్యకు పింఛన్ ఇచ్చే విధనాన్ని అమలు చేస్తున్నారు.

# ఏపీ విద్యార్థులకు మారిన యూనిఫామ్..

### లోకేష్ ఆమోదం.. ఎలా ఉందో చూశారా?



ఏపీలోని విద్యార్థులకు శుభవార్త. కొత్త యూనిఫామ్ డిజైన్లు ఖరారయ్యాయి. జూన్ 12 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు యూనిఫామ్‌లు మారనున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు కొత్త యూనిఫామ్‌లు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యార్థుల కొత్త యూనిఫామ్‌లకు మంత్రి నారా లోకేష్ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నూతన యూనిఫామ్ డిజైన్లను ఆదిరెడ్డి శ్రీనివాస్ పంచుకున్నారు.


రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కొత్త దుస్తులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగంగా ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా కొత్త యూనిఫామ్ డిజైన్లు ఖరారు చేసినట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఈ కొత్త యూనిఫామ్‌కు ఆమోదం తెలిపారన్న ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఈ కొత్త దుస్తులు చూడముచ్చటగా ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. మరోవైపు వచ్చే విద్యాసంవత్సరం నుంచి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ఏపీ ప్రభుత్వం విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయనుంది.

సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లో యూనిఫామ్, బెల్టులు, బ్యాగ్‌లు అందించనున్నారు. అలాగే బెల్టులపై గతంలో విద్యాకానుక అని రాయగా.. ఈసారి ప్రత్యేకంగా రూపొందించిన లోగోను ముద్రించనున్నారు. అలాగే లేత ఆకుపచ్చ రంగులో స్కూలు బ్యాగులు ఉండనున్నాయి. ఈ కిట్లను జూన్ 12 నాటికి పాఠశాలలు తెరిచే రోజే విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు స్కూలు విద్యార్థులు యూనిఫామ్ కుట్టే కూలీని కూడా ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థులకు రూ. 120, తొమ్మిది, పదో తరగతుల వారికి రూ. 240 చెల్లించనున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లో.. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, డిక్షనరీ, బెల్ట్, షూలు, బ్యాగ్, మూడు జతల యూనిఫామ్ ఉంటాయి. వైసీపీ హయాంలో ఇచ్చిన కిట్ల నాణ్యతపై విమర్శలు రావటంతో ఈసారి మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్..

శ్రీశైలం : భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రమైన శ్రీశైలంలో ఈ నెల 27 నుంచి 31 వరకు ఉగాది మహోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఉగాదికి కర్నాటకతో పాటు మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. ఈ మేరకు వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ.. ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు 27న మొదలైనా.. వారం రోజుల ముందు నుంచే క్షేత్రానికి భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో మార్చి 20 వరకు ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మార్చి ఒకటిన నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అన్ని విభాగాలు కార్యాచరణ ప్రణాళిక మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరిపూర్ణంగా నిర్వహించాలని వైదిక సిబ్బందికి సూచించారు.



# ఎస్వీ అన్నప్రసాదం

### ట్రస్టుకు ఎంత విరాళాలు వచ్చాయంటే? .. టీటీడీ ఛైర్మన్ ప్రకటన

తిరుమల తిరుపతి దేవస్థానానికి భక్తుల నుంచి భారీగా విరాళాలు అందుతాయనే విషయం తెలిసిందే. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుణ్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు శ్రీవారి హుండీలో కానుకలు సమర్పించుకుంటూ ఉంటారు. అలాగే టీటీడీ చేపట్టే కార్యక్రమాలకు తమ మద్దతుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందిస్తూ ఉంటారు. టీటీడీ ఆధ్వర్యంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు, ప్రాణదానం ట్రస్టు ఇలా అనేక ట్రస్టులు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చే వ్యాపారువేత్తలు, రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీలు టీటీడీక్ విరాళాలు అందిస్తూ ఉంటారు. అయితే టీటీడీకి అందే విరాళాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొని ఉంటుంది



ఈ నేపథ్యంలో టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు విరాళాలపై టీటీడీ కీలక ప్రకటన చేసింది. టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు విరాళాలు వివరాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. టీటీడీ శ్రీవెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టు విరాళాలు రూ 2,200 కోట్లు దాటినట్లు టీటీడీ ఛైర్మన్ ప్రకటించారు. 1985లో తిరుమలలో అన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారని బీఆర్ నాయుడు తెలిపారు. 2014లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌గా పేరు మార్చినట్లు వివరించారు. తొలుత 2 వేలమందితో ప్రారంభమై, ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్నవితరణ చేసే స్థాయికి ట్రస్టు అభివృద్ధి చెందిందని టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ అత్యధికంగా 9.7 లక్షల మంది దాతలు ఉన్నారన్న టీటీడీ ఛైర్మన్.. 139 మంది భక్తులు కోటి రూపాయలు, లేదా అంతకుమించి విరాళమిచ్చినట్లు వివరించారు. ఒక్కరోజు అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షలు ఖర్చు అవుతుందని.. 249 మంది భక్తులు ఒక్కరోజు అన్నదానానికి విరాళం ఇచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో అన్నప్రసాదంపై ప్రత్యేక దృష్టి సారించిందన్న టీటీడీ ఛైర్మన్.. ప్రస్తుతం భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్నప్రసాదం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీవారి భక్తుల భోజనం మెనూలో శెనగ వడలను వడ్డిస్తున్నామని.. దీనిపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ట్వీట్ చేశారు.



# ఉచిత గ్యాస్ డబ్బులు రాలేదా?

### ఇలా చేస్తే చాలు.. అకౌంట్లోకి డబ్బులు..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలోని మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. దీపం పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని 2024 అక్టోబరు 31న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. మార్చి 31 వరకూ మొదటి ఉచిత సిలిండర్ అందిస్తున్నారు. ఈ గడువు ముగియడానికి మరికొద్ది రోజులే సమయం ఉంది. అయితే ఇప్పటికే తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందిన వారిలో చాలామందికి గ్యాస్ సిలిండర్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయి. సిలిండర్ బుక్ చేసుకున్న సమయంలో మనం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన రెండు రోజుల్లో.. బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేస్తోంది ప్రభుత్వం.

అయితే కొంత మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ డబ్బులు అకౌంట్లలో జమ కావటం లేదు. దీనికి గల కారణాలు అధికారులు వివరిస్తున్నారు. లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోకపోయినా, గ్యాస్ ఏజెన్సీలో సరైన వివరాలు ఇవ్వకపోయినా రాయితీ డబ్బు వచ్చే అవకాశాలు లేవంటున్నారు. అలాగే ఈ పథకానికి తమకు అర్హత ఉందా.. లేదా? అని సరిచూసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్తున్నారు. దీపం-2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడానికి రేషన్‌కార్డు కావాల్సి ఉంటుంది. అలాగే కుటుంబ సభ్యుల్లో ఎవరి పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉందో, ఆ వ్యక్తి పేరు కూడా తప్పనిసరిగా రేషన్ కార్డులో ఉండాలని అధికారులు చెప్తున్నారు. అలాగే ఈకేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. వీటిలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని చెప్తున్నారు.

ఈ- కేవైసీ చేయించుకోనివారు వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీల్లో ఈకేవైసీ చేసుకోవాలని.. అప్పుడే ఏప్రిల్‌లో అందించనున్న ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ డబ్బులు పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్తున్నారు. డెలివరీ బాయ్స్ మొబైల్ ఫోన్, ఆన్‌లైన్, గ్యాస్ ఏజెన్సీలకు వెళ్లడం ఇలా మూడు రకాలుగా ఈకేవైసీ చేసుకునే సౌకర్యం ఉందంటున్నారు. అలాగే ఈకేవైసీ చేసుకోనివారికి, ప్రతినెలా రేషన్ తీసుకోనివారికి, 300 యూనిట్లకు పైగా విద్యుత్తు వినియోగించేవారికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం వర్తించదని అధికారులు చెప్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, కారు ఉన్నవారికి కూడా ఈ పథకం లబ్ధి వర్తించదని చెప్తున్నారు.

## ఆ జిల్లాకు సూపర్ న్యూస్..

### రెండు అల్ట్రా మెగా సోలార్ పార్కులు.. ఎక్కడంటే?



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీకి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఏపీలో 100 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఈ ఉద్దేశంతోనే ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 తీసుకువచ్చారు. మరోవైపు ప్రకాశం జిల్లాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సంస్థ కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రకాశం జిల్లాకు మరో గుడ్ న్యూస్ అందింది.

ప్రకాశం జిల్లాలో రెండు అల్ట్రా మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ప్రకాశం జిల్లాలోని దొనకొండ, చంద్రశేఖరపురం ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్ సమావేశాల సందర్భంగా వెల్లడించారు. ఒక్కో సోలార్ ప్లాంట్?లో వేయి మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూ కేటాయింపులపై ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను నివేదిక కోరినట్లు వెల్లడించారు.

సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా అధిక మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటుగా 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ తెచ్చినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఈ క్రమంలోనే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రకాశం జిల్లాను అనువైనదిగా గుర్తించామని మంత్రి వివరించారు. దీంతో ఏపీ సోలార్ కార్పొరేషన్.. ప్రకాశం జిల్లాలో రెండు సోలార్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సోలార్ పార్కులను దొనకొండ మండలం రుద్రసముద్రం అనే గ్రామంతో పాటు సీఎస్ పురం అనే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఒక్కో సోలార్ పార్కు ఏర్పాటుకు 5500 ఎకరాలు అవసరమవుతాయన్న మంత్రి.. భూకేటాయింపులపై కలెక్టర్‌ను నివేదిక కోరామన్నారు. కలెక్టర్ నుంచి నివేదిక వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో రెండు ఆల్ట్రా మెగా సోలార్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి,11 మార్చి (క్రాంతిన్యూస్ ): మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలు రకాల కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయా గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వీరిలో మండల కేంద్రానికి చెందిన కుంటారాజు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించ గా వర్ధన్నపేట పోస్టు మార్టంమార్చురీ వద్ద ఉండగా అక్కడికి వెళ్లి రాజు పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కసరబోయిన రాజు తండ్రి కదరబోయిన కొమురయ్య (బొక్కయ్య) అనారోగ్యం తో మరణించగా కొమురయ్య పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మి నేని నారాయణ భార్య దేవకమ్మ అనారోగ్యం తో మృతి చెందింది ఆమె చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. మండల కేంద్రానికి చెందిన గుండె బోయిన ఎల్లయ్య అనారోగ్యం తో మృతి చెందగా ఎల్లయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ అమలు వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలి

## -"టీజీ ఎస్ పి ఎస్ పి ప్రకటనలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి. -ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ




ధర్మసాగర్,11 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తహసిల్దార్ కార్యాలయం రోడ్డుపక్కన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ వన్,టూ,త్రి, (హెచ్ డబ్ల్యు ఓ) ఎక్సటెన్షన్ ఆఫీసర్ ఉద్యోగాల ఫలితాలు విడుదల చేస్తామని టీజీఎస్పీ ఎస్సీ ప్రకటించడానికి వ్యతిరేకిస్తూ ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద జరుగుతున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని సాగర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తానని అవసరమైతే ఇదివరకు ఇచ్చిన నియమాకల ఫలితాల్లో వర్గీకరణ అమలు చేస్తానని ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల ఫలితాలు విడుదల చేయటం మాదిగలను మోసం చేయడమేనని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, పులిపాక సుమన్, కొట్టే భాస్కర్, పులిపాక శ్రావణ్, నక్క ప్రవీణ్, గంగారపు బిక్షపతి, పొలిమారి శౌరీ, మాచర్ల బాబు, మారపాక విజయ్ కుమార్, నక్క శ్రీధర్, కే మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, 11 మార్చి (క్రాంతిన్యూస్ ): సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన 35 సీఎంఆర్ఎఫ్, 18 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.



ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్, ఎంపీడీవో కాసర్ల రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకోవడమే మా వంతు మేము సైతం నీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్



కుత్బుల్లాపూర్,11 మార్చి (టీజీ 24): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్లలో ఉంటున్న పూరి గుడిసెలకు చెందిన ఒక చిన్న పాప పుట్టినరోజు ఉంది అన్న విషయం తెలుసుకొని మేము సైతం మీకోసం ఫౌండేషన్ టీం అక్కడికి వెళ్లి ఆ చిన్న పాప పుట్టినరోజు వేడుకలు చేసి అనంతరం 25 మందికి నేను వండిన బగారా రైస్ చికెన్ వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మీకోసం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కట్టేబోయిన శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబానికి చెందిన పసిపాపలకు ఏం అవసరం వచ్చిన గాని మేము అండగా ఉంటాం అని అక్కడ ఉన్న వాళ్ళందరికీ ధైర్యం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారికి సరైన దుస్తులు లేకపోవడంతో చాలా బాధాకరంగా ఉంది త్వరలో మీ అందరికీ చీరలు పంపిణీ కార్యక్రమం కూడా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మీకోసం ఫౌండేషన్ టీమ్ పాల్గొనడం జరిగింది.




# డి.ఈ.ఓ ను సన్మానించిన క్రీడాకారులు

అక్కన్నపేట,11 మార్చి (క్రాంతిన్యూస్ : ఆక్కన్న పేట మండలం గౌరవేల్లి ఉన్నత పాఠశాల క్రీడాకారులు జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు మంగళవారం పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాల మౌలిక వసతులు మధ్యాహ్న భోజనం విద్యార్థుల ప్రగతి తదితర అంశాలను పరిశీలించిన అనంతరం ఇటీవల వివిధ స్థాయిలలో క్రీడల్లో ప్రాతినిధ్యం వహించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు అనంతరం క్రీడాకారులు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నరసయ్య విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు కాగా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుగులోతూ రంగా అనంతుల జ్యోతి రామన్ బాబు నోముల చంద్రారెడ్డి శంకర్ నాయక్ కృష్ణకుమారి మంజు రైసా నస్రీన్ మంజు ఏ వి ఆర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు




# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుకొండ,11 మార్చి (క్రాంతిన్యూస్ ): మంగళవారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో 15,16వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556 మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయనివి పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, గీసుగొండ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్,11 మార్చి (క్రాంతిన్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు, పెద్దనాన్న వీరాస్వామి, గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000/– ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 4,00,000/– (నాలుగు లక్షల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ – ఎల్ ఓ సి మంజూరి పత్రాలను వీరబాబు కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు , ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, 11 మార్చి (క్రాంతిన్యూస్ ): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చెట్టే కట్టయ్య ఇంట్లో ఎల్లమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కట్టయ్యా ఆహ్వానం మేరకు మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ఎల్లమ్మ ఆశీస్సులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ నరేష్‌ను పరామర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం,11 మార్చి (క్రాంతిన్యూస్ ): ఖమ్మం నగరంలోని ఆరోగ్య హాస్పిటల్ కు పోలీస్ కమిషనర్ మంగళవారం చేరుకొని చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్ధానిక పోలీసులు అందుబాటులో వుండాలని ఆదేశించారు. విధినిర్వహణలో భాగంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సోమవారం రాత్రి సత్తుపల్లి బస్‌స్టాండులో అంతర్రాష్ట్ర దొంగను పట్టుకునే ప్రయత్నం చేయటంతో కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు.



# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు తీసుకురావాలి జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్




అక్కన్నపేట,11 మార్చి (క్రాంతిన్యూస్ ): రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులుకు సూచించారు మంగళవారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధనకై కృషి చేయాలని ఆకాంక్షించారు పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాటించాల్సిన మేలుకువలు గురించి వివరించారు క్వాంటిటీ కాకుండా క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు సమయం చాలా తక్కువ ఉందని సమయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఆందోళనలకు గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు అనంతరం పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనం మౌలిక వసతులను సందర్శించిన అనంతరం క్రీడల్లో వివిధ స్థాయిలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి దీనికి కృషిచేసిన పిఈటి జంగపల్లి వెంకట నర్సయ్య సేవలను కొనియాడారు అదేవిధంగా అక్కన్న పేట మండలం కేంద్రంలోని కేజీబీవీలో ఎస్ఓ గా సేవలందించిన ఉపాధ్యాయురాలు చందా మంజును ప్రత్యేకంగా అభినందించి శాలువతో సత్కరించారు వీరితోపాటు మండల విద్యాధికారి గుగులోతు రంగా నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతుల జ్యోతి ఉపాధ్యాయ బృందం రామన్ బాబు కృష్ణకుమారి చంద్రారెడ్డి గూగులోతు శంకర్ ఆడేపు శ్రీనివాస్ రైసా నశ్రీన్ ఏఆర్ చందా మంజు జంగపల్లి వెంకట నరసయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం శ్రీనివాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# నడుము నొప్పి ఉంటే కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?..

హెల్త్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్ల ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి: మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం ఆక్సినేట్, కాల్షియం ఫాస్పేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.



**కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే:**

నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలినప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

తరచుగా బాత్రూమ్‌కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

మూత్రంలో రక్తం: ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని 'మైక్రోస్కోపిక్ హెమటూరియా' అంటారని చెబుతున్నారు.

మూత్రం దుర్వాసన: సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్? దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

కొద్దిగా మూత్ర విసర్జన చేయడం: ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్‌రూమ్‌కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

వికారం, వాంతులు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్ఫెక్షన్‌కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.

# మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి..

హెల్త్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ): రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది.



అల్లం, దాల్చిన చెక్క..

మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి.


యాలకులు..

యాలకులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

# గింజలను ఎందుకు నానబెట్టి తినాలి?



హెల్త్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):నట్స్- ఎండు గింజలను నీటిలో నానబెట్టి తింటుంటారు. ఇలా నానబెట్టి తినడం వెనుక కారణాలు వున్నాయి.గింజలు, విత్తనాలను చిక్కుళ్ళు నానబెట్టినట్లే నానబెట్టాలి.గింజలు, విత్తనాలలో జీర్ణక్రియను దెబ్బతీసే, ఖనిజ శోషణ, పోషక స్థాయిలను తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి.గింజలను నీటిలో నానబెట్టడం ద్వారా, ఆ యాంటీ-న్యూట్రియంట్లు తటస్థీకరించబడి చాలా పోషకమైన ఆహారం లభిస్తుంది.గింజలను సాధారణ ఫిల్టర్ చేసిన నీటిలో లేదా చిటికెడు సముద్రపు ఉప్పు కలిపిన నీటిలో కొన్ని గంటలు లేదా 12 గంటల వరకు నానబెట్టవచ్చు.నానబెట్టిన తర్వాత గింజలను శుభ్రంగా కడిగాలి.నానబెట్టిన గింజలను మంచినీటితో కలిపి వడకట్టి సులభమైన గింజ పాలు తయారు చేయవచ్చు.నానబెట్టిన జీడిపప్పు, బాదం పప్పులతో సోర్ క్రీం, హెవీ క్రీమ్, పాలు వంటి అనేక విధాలుగా ఉపయోగించవచ్చు



# క్రీడలు





## కేఎల్ రాహుల్ సంచలన నిర్ణయం..!



స్పోర్ట్స్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు కేఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తుంది. రాహుల్.. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టేందుకు నిరాకరించాడని సమాచారం. కెప్టెన్సీ చేపట్టే విషయంలో డీసీ యాజమాన్యం రాహుల్‌ను సంప్రదించగా.. సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తుంది. కేవలం ఆటగాడిగా మాత్రమే కొనసాగుతానని రాహుల్ మేనేజ్‌మెంట్‌కు స్పష్టం చేశాడట. దీంతో డీసీ యాజమాన్యం అక్షర్ పటేల్ పేరును కెప్టెన్‌గా ఖరారు చేసినట్లు సమాచారం.

ఇవాళో రేపో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా అక్షర్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ సక్సెస్ అనంతరం డీసీ మేనేజ్‌మెంట్ అక్షర్ విషయంలో చాలా హ్యాపీగా ఉందని తెలుస్తుంది. అక్షర్‌ను డీసీ మేనేజ్‌మెంట్ మెగా వేలానికి ముందు రూ. 16.5 కోట్లకు రీటైన్ చేసుకుంది.

కేఎల్ రాహుల్‌ను మెగా వేలంలో రూ. 14 కోట్లకు సొంతం చేసుకుంది. రాహుల్‌కు టీమిండియాతో పాటు ఐపీఎల్‌లో పంజాబ్, లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఉండగా.. అక్షర్ కెప్టెన్‌గా ఎంపికైతే ఇదే అతనికి ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా తొలి అసైన్‌మెంట్ అవుతుంది. అక్షర్‌కు దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో గుజరాత్ కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఉంది.

అక్షర్ గత సీజన్‌లో రిషబ్ పంత్ అందుబాటులో లేనప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వ్యవహరించారు. అక్షర్ 2019 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌తోనే కొనసాగుతున్నాడు. అక్షర్ తన ఐపీఎల్ కెరీర్‌లో 150 మ్యాచ్‌లు ఆడి 1653 పరుగులు, 123 వికెట్లు తీశాడు. అక్షర్ బ్యాటింగ్ స్ట్రయిక్‌రేట్ 130.88గా ఉండగా.. బౌలింగ్ ఎకానమీ 7.28గా ఉంది. అక్షర్ ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా వైస్ కెప్టెన్‌గా కూడా పని చేశాడు.

కాగా, గత సీజన్ వరకు కెప్టెన్‌గా ఉన్న రిషబ్ పంత్‌ను ఢిల్లీ వదిలేసుకున్న విషయం తెలిసిందే. మెగా వేలంలో పాల్గొన్న పంత్‌ను లక్నో రికార్డు ధరకు కొనుగోలు చేసి కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టింది.

పలు మ్యాచ్‌లకు దూరం కానున్న రాహుల్..?

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుండగా.. ఢిల్లీ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 24న ఆడనుంది. వైజాగ్‌లో జరిగే పోరులో ఢిల్లీ..లక్నోతో తలపడనుంది. కాగా, ఈ సీజన్‌లో తొలి రెండు, మూడు మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ దూరం కానున్నాడని తెలుస్తుంది.

రాహుల్ భార్య అతియా శెట్టి త్వరలో బిడ్డకు జన్మనివ్వనుందని సమాచారం. ఈ కారణంగానే రాహుల్ ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ వద్ద పర్మిషన్ తీసుకున్నాడని ప్రచారం జరుగుతుంది. రాహుల్-అతియాల వివాహం 2023 జనవరిలో జరిగింది. ఈ జంట గతేడాది నవంబర్‌లో ప్రెగ్నెన్సీ విషయాన్ని బహిర్గతం చేసింది.

### ట్రోఫీ గెలిచినా..

## కోరుకున్న గుర్తింపు దక్కలేదు: శ్రేయస్ అయ్యర్



స్పోర్ట్స్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అత్యధిక టైటిళ్లు గెలిచిన కెప్టెన్లుగా రోహిత్ శర్మ , మహేంద్ర సింగ్ కొనసాగుతున్నారు. ముంబై ఇండియన్స్‌ను ఏకంగా ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపిన ఘనత హిట్‌మ్యాన్‌కు దక్కగా.. అతడి తర్వాత ఐదుసార్లు ట్రోఫీ గెలిచిన సారథిగా ధోని చరిత్రకెక్కాడు. చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా ఈ ఫీట్ నమోదు చేశాడు.

విన్నింగ్ కెప్టెన్ల జాబితాలో

ఇక గతేడాది కోల్‌కతా నైట్ రైడర్స్ ను విజేతగా నిలపడం ద్వారా మరో టీమిండియా స్టార్ శ్రేయస్ అయ్యర్ కూడా విన్నింగ్ కెప్టెన్ల జాబితాలో చోటు సంపాదించాడు. గౌతం గంభీర్ తర్వాత కేకేఆర్‌ను చాంపియన్‌గా నిలిపిన రెండో సారథిగా నిలిచాడు. అతడి సారథ్యంలో కోల్‌కతా గతేడాది అద్భుత విజయాలు సాధించింది.

లీగ్ దశలో పద్నాలుగింట తొమ్మిది మ్యాచ్‌లు గెలిచి టాపర్‌గా ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్.. క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించి ఫైనల్‌లో అడుగుపెట్టింది. టైటిల్ పోరులోనూ మరోసారి సన్‌రైజర్స్‌తో తలపడి పైచేయి సాధించి.. విజేతగా అవతరించింది. దీంతో ఓవరాల్‌గా మూడోసారి కేకేఆర్ ఈ క్యాష్ రిచ్‌లీగ్‌లో విన్నర్‌గా నిలిచింది.

అయితే, ఈ విషయంలో తనకు రావాల్సినంత గుర్తింపు దక్కలేదంటున్నాడు శ్రేయస్ అయ్యర్. ఐపీఎల్‌లో టైటిల్ సాధించినా తను కోరుకున్నట్లుగా ఏదీ జరుగలేదని పేర్కొన్నాడు. కాగా శ్రేయస్ ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో అదరగొట్టిన విషయం తెలిసిందే. ఈ మెగా వన్డే టోర్నమెంట్లో ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 243 పరుగులతో టీమిండియా తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు.

తద్వారా భారత్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంటున్నాడు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2024లో కేకేఆర్‌ను విజేతగా నిలిపినప్పటికీ వేలానికి ముందు ఫ్రాంఛైజీ శ్రేయస్ అయ్యర్‌ను రిటెన్ చేసుకోలేదు. దీంతో ఇరువర్గాల మధ్య విభేదాలు తలెత్తాయనే వార్తలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో ఐపీఎల్-2025 మెగా వేలంలో పాల్గొన్న శ్రేయస్ అయ్యర్ ఊహించని ధరకు అమ్ముడయ్యాడు. పంజాబ్ కింగ్స్ అతడి కోసం ఏకంగా రూ. 26.75 కోట్లు ఖర్చు చేసింది. కేకేఆర్‌తో పోటీపడి అయ్యర్‌ను భారీ ధరకు తమ సొంతం చేసుకుంది. ఐపీఎల్-2025లో తమ కెప్టెన్‌గా నియమించింది.

కోరుకున్న గుర్తింపు దక్కలేదు

ఈ క్రమంలో చాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత శ్రేయస్ అయ్యర్ గత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. "ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత కూడా నేను కోరుకున్నంత.. నాకు దక్కాల్సినంత గుర్తింపు దక్కలేదని అనిపిస్తోంది. అయితే, వ్యక్తిగతంగా నా ప్రదర్శన, కెప్టెన్సీ పట్ల నేను సంతృప్తిగా ఉన్నాను.

ఎవరూ లేనపుడు కూడా మనం సరైన, న్యాయమైన దారిలో వెళ్తేనే విలువ. వ్యక్తిగా మనకు అన్నింటికంటే నిజాయితీ అతి ముఖ్యమైనది. అలాగని నాకు ఎవరి మీదా అసహనం, అసంతృప్తి లేదు.

ఐపీఎల్ ఆడినందు వల్లే చేదు జ్ఞాపకాల నుంచి బయటపడ్డాను. అదృష్టవశాత్తూ టైటిల్ కూడా గెలిచి మనుపటిలా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నాను" అని శ్రేయస్ అయ్యర్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో పేర్కొన్నాడు.

క్రెడిట్ మొత్తం అతడి ఖాతాలోకే


కాగా ప్రస్తుతం టీమిండియా హెడ్‌కోచ్‌గా ఉన్న గంభీర్ గతేడాది కేకేఆర్ మెంటార్‌గా వ్యవహరించాడు. కోల్‌కతా టైటిల్ గెలిచిన క్రెడిట్ మొత్తం అతడి ఖాతాలోకే వెళ్లిందన్నది బహిరంగ రహస్యమే.

ఈ విజయం తర్వాతే అతడిని భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రధాన కోచ్‌గా నియమించింది. ఒక్కసారి కూడా కోచ్‌గా పని చేసిన అనుభవం లేకపోయినా గంభీర్‌పై నమ్మకం ఉంచింది. అయితే, టెస్టుల్లో అతడి మార్గదర్శనంలో న్యూజిలాండ్ చేతిలో 3-0తో వైట్‌వాష్.. ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ఓడిన భారత్.. చాంపియన్స్ ట్రోఫీలో మాత్రం విజేతగా నిలిచింది.

## కేంద్ర క్రీడా శాఖ కీలక నిర్ణయం..

## WFI పై సస్పెన్షన్ ఎత్తివేత


స్పోర్ట్స్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు, అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది.



కాగా, WFIకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అండర్-15, అండర్-20 జాతీయ పోటీలను ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రెజ్లర్లు పోటీలకు సిద్ధమయ్యేందుకు సమయం ఇవ్వకుండా ప్రకటన వెలువరించిన కారణంగా కొత్త కార్యవర్గంపై వేటు వేసింది. క్రీడా శాఖ విధివిధానాలను అమలు చేయలేదనే కారణంతో తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని 2023, డిసెంబర్ 24న క్రీడా శాఖ వెల్లడించింది. అయితే, ప్రస్తుతం దిద్దుబాటు చర్యలు తీసుకున్న కారణంగా డబ్ల్యూఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అది నా స్థాయికి మించిన అంశం: హార్దిక్ పాండ్య

స్పోర్ట్స్ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు టీమ్ఇండియా ఎందుకు పాకిస్థాన్‌కు వెళ్లలేదు అని ఓ విలేకరి హార్దిక్ పాండ్యను అడిగాడు. దానికి పాండ్య తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చాడు. భద్రతా కారణాల రీత్యా భారతజట్టు న్యూజిలాండ్‌తో ఫైనల్ సహా తన అన్ని మ్యాచులను దుబాయిలోనే ఆడిన విషయం తెలిసిందే. ఇలా ఒకే వేదిక మీద ఆడటం టీమ్ ఇండియాకు అడ్వాంటేజ్‌గా మారిందనే వాదనలు వినిపించాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ టీమ్ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండానే ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.



ఈ నేపథ్యంలోనే ఫైనల్ మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యకు ఓ విలేకరి నుంచి పాకిస్థాన్‌కు టీమ్ఇండియా వెళ్లకపోవడంపై ప్రశ్న ఎదురైంది. 'పాకిస్థాన్ ఫ్యాన్స్ కూడా మేం వాళ్ల దేశంలో ఆడాలని ఆశ పడ్డారు. కానీ అది జరగలేదు. నేను కచ్చితంగా ఓ విషయం చెప్పగలను. పాకిస్థాన్ నుంచి దుబాయ్‌కి వచ్చి మ్యాచులు చూసిన ఫ్యాన్స్ మాత్రం బాగా ఎంజాయ్ చేశారు. ఇక మేం పాకిస్థాన్ ఎందుకు వెళ్లలేదు అనేది... నా స్థాయికి మించిన అంశం. ఈ విషయంలో నేను చెప్పగలిగేది అంతే' అని జవాబిచ్చాడు.

ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఛాంపియన్స్ ట్రోఫీలో అటు బ్యాటుతోనూ ఇటు బంతితోనూ కీలక పాత్ర పోషించాడు. అయిదు మ్యాచుల్లో నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో ఫినిషర్ పాత్ర పోషించాడు

# 25 రోజులు షూటింగ్ చేస్తే.. 2 నిమిషాలు కూడా ఉంచలేదు: ప్రియదర్శి



మూవీ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటించిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ సంక్రాంతికి థియేటర్స్‌లో రిలీజైన ఈ చిత్రం భారీ అపజయాన్ని మూటగట్టుకుంది. శంకర్ దర్శకత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. భారీ బడ్జెట్ తీసుకొని.. సినిమాను దారణంగా తీశాడని మండిపడ్డారు. అయితే ఈ సినిమా బడ్జెట్ అనుకున్నదానికన్నా ఎక్కువ పెరగడానికి సవాలక్ష కారణాలు ఉన్నాయి. వాటిలో ఆరిస్టుల ఎంపిక కూడా ఒకటని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలకోసం మంచి గుర్తింపు ఉన్న నటీనటులను పెట్టాడు. పోనీ ఆ పాత్రలకు అయినా న్యాయం చేశాడా అంటే అదీలేదు.

చాలా మంది నటీనటులను ఒకటి రెండు సీన్లకే పరిమితం చేశారు. అలాంటి వారిలో ప్రియదర్శి కూడా ఒకడు. ఆ సినిమాలో హీరో స్నేహితుడిగా నటించాడు. మొదటి పాట ఫస్ట్ షాట్, పెళ్లిలో డిన్నర్ సీన్ దగ్గర కొద్దిసేపు కనిపించే ప్రియదర్శి తర్వాత ఎక్కడా కనిపించడు. 'బలగం' సినిమాతో భారీ పాపులారిటీ సంపాదించుకున్న ప్రియదర్శి కేవలం రెండు సీన్లలో వచ్చివెళ్లడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. తాజాగా దీనిపై ప్రియదర్శి స్పందించాడు.

ఆయన నటించిన కోర్టు సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్'లో తను అంత చిన్న పాత్ర ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పారు. 'గేమ్ ఛేంజర్' సినిమా 'బలగం' కథ వినకముందు ఓకే చేశాను. అప్పుడు నేను హీరో ఫ్రెండ్ పాత్రలు చేస్తుండేవాడిని. గేమ్ ఛేంజర్‌లో కూడా అలాంటి పాత్రే. 25 రోజుల పాటు నేను కాల్షీట్లు ఇచ్చాను. షూటింగ్ చేశారు. కానీ ఎడిటింగ్‌లో ఆ సీన్లు మొత్తం తొలగించారు. నాది చిన్న పాత్ర అని తెలిసినా.. ఒప్పుకోవడానికి ఒకే ఒక కారణం శంకర్. అలాంటి డైరెక్టర్‌తో పని చేసే అవకాశం మళ్లీ రాకపోవచ్చు. అందుకే చిన్న పాత్ర అయినా చేశాను. 25 రోజుల పాటు షూటింగ్ చేస్తే.. 2 నిమిషాలు కూడా తెరపై చూపించలేదు. శంకర్‌గారితో పని చేశాననే తృప్తి మాత్రం నాకు ఉంది. దానికోసమే ఆ సినిమా చేశాను'అని ప్రియదర్శి చెప్పుకొచ్చాడు.

# ఒడిశాకు ప్రియాంక చోప్రా.. ట్రెండింగ్‌లో SSMB 29



మూవీ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):ప్రస్తుతం ఎక్కడ చూసినా 'SSMB 29' ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. దీంతో SSMB29 హ్యాష్‌ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు. 'SSMB29' షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే.

# స్టార్ హీరోకు గాయం.. 'వార్2' విడుదల వాయిదా పడనుందా!



మూవీ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):బాలీవుడ్ అగ్ర కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' . అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో స్పై థ్రిల్లర్‌గా ముస్తాబవుతోంది. ఈ సినిమా రిలీజ్ కోసం అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సినీ ప్రియులను కలవరపెడుతోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఎన్టీఆర్ – హృతిక్‌ల మధ్య ఓ హుషారైన సాంగ్‌ను చిత్రీకరించాలని మేకర్స్ భావించారు. ఈ పాట రిహార్సల్స్ చేసే సమయంలో హృతిక్‌కు గాయాలైనట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆయన చికిత్స తీసుకుంటున్నారని వైద్యులు నెల రోజులు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. భారీ యాక్షన్ చిత్రంగా యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ 'వార్ 2'ను నిర్మిస్తోంది. ప్రస్తుతం దీని షూటింగ్ ముగింపు దశలో ఉంది. ఈనేపథ్యంలో ముంబయిలోని యశ్‌రాజ్ స్టూడియోస్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో ఓ పాట షూట్ జరుగుతున్నట్లు కొన్నిరోజుల క్రితం వార్తలు వచ్చాయి. ఈ పాటలో ఇద్దరు హీరోలతో పాటు దాదాపు 500మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారని.. బాస్కో మార్టిన్ దీనికి కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారని టాక్ వినిపించింది. ఈ పాట చిత్రీకరణ సమయంలో హృతిక్ గాయపడినట్లు సమాచారం.



# 'అది దా సర్‌ప్రైజ్' పాటతో ఆకట్టుకుంటున్న కేతికాశర్మ

మూవీ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ):కథానాయిక కేతికాశర్మ ప్రత్యేక గీతంతో సందడి చేయనుంది... 'రాబిన్‌హుడ్' సినిమాతో! అదిదా సర్‌ప్రైజర్... అంటూ తన అందచందాలతో ప్రేక్షకుల్ని మురిపించింది. ఆమె చేయనున్న సందడి ఎలా ఉంటుందో కొంచెం రుచి చూపిస్తూ, సోమవారం ఆ పాటని విడుదల చేసింది చిత్రబృందం. కొట్టిన లాటరీ ఎక్సపయిరైతే... దాచిన నోట్లు రద్దయిపోతే... అంటూ సామాజిక మాధ్యమాల్ని ఊపేస్తున్న ఈ పాటని జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరపరచగా, చంద్రబోస్ రచించారు. నీతిమోహన్, అనురాగ్ కులకర్ణి ఆలపించారు. శేఖర్ నృత్య దర్శకత్వం వహించారు. నితిన్, శ్రీలీల జంటగా రూపొందుతున్న చిత్రమిది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పాటల్ని విడుదల చేస్తున్నారు. మూడో పాటగా 'అది దా సర్‌ప్రైజ్' పాటని విడుదల చేశారు. ఈ పాటలో కేతికాశర్మతోపాటు, నితిన్, శ్రీలీల జోడీ కూడా సందడి చేయనుంది.

# రంభ రీ ఎంట్రీ.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

మూవీ న్యూస్ ,11 మార్చి (క్రాంతిన్యూస్ ): 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ . ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.



ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను ఈ నటి రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. "రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను" అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపుతెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com